క్లుప్తంగా

రక్తదానం పుణ్యకార్యం



రక్తదానం చేస్తున్న కొండపి సీఐ సోమశేఖర్, ఎస్సైలు ప్రేమ్ కుమార్, రమేష్, అనూక్

కొండపి: అన్ని దానాల్లోకల్లా రక్తదానం పుణ్య కార్యం అని, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సహకారంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కొండపి సర్కిల్ పరిధిలో సీఐ, ఎస్ఐలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం స్ఫూర్తి దాయకమన్నారు. కొండపి సీఐ సోమశేఖర్, కొండపి, పొన్నలూరు, మర్రిపూడి ఎస్ఐలు ప్రేమ్ కుమార్, అనూక్, రమేష్, పోలీసు సిబ్బంది, జిల్లా రెడ్ క్రాస్ ఎంసీ నెంబర్ మనం ప్రసన్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని హాజీపురం ఎత్తు రోడ్డు కింద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. హనుమంతునిపాడుకు చెందిన ఎర్రగుంట్ల దానియేలు ద్విచక్ర వాహనంపై కనిగిరి నుంచి స్వగ్రామం హనుమంతునిపాడు వెళ్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి తిరగబడింది. ఈ ప్రమాదంలో క్షతగాత్రుడు దానియేలు తల, కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా కనిగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

డీఈఓని కలిసిన ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు



డీఈఓతో ఏపీటీఎఫ్ నాయకులు

కనిగిరి రూరల్: జిల్లా నూతన విద్యాశాఖాధికారి ఏ కిరణ్‌కుమార్‌ను ఏపీటీఎఫ్ కనిగిరి నాయకులు శనివారం ఒంగోలులో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వాకా జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డీ శ్రీనివాసులు, కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

30 అర్జీల స్వీకరణ



మూలగుంటపాడులో అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం భూముల రీసర్వే పై జరిగిన రెవెన్యూ గ్రామసభలో 30 అర్జీలు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. గ్రామసభల ద్వారా రీసర్వేలో సమస్యల పరిష్కారానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈఓ రామారావు, రెవెన్యూ అధికారి, రైతులు పాల్గొన్నారు.

టంగుటూరు గ్రంథాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఆదిలక్ష్మి

టంగుటూరు: స్థానిక శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠకులు ఎక్కువ మంది వచ్చేలా చేసి, గ్రంథాలయం సభ్యత్వాలు కట్టించి, గ్రంథాలయ సెస్సు వసూలు చేయాలని కోరారు. గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధనరాజు పాల్గొన్నారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన



పొన్నలూరులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అనుక్

పొన్నలూరు: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ పాఠశాల విద్యార్థులకు పోలీస్ విధులపై అవగాహన కల్పించారు. ఎస్సై కె. అనుక్.. పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాల సాంకేతిక సాధనాల గురించి వివరించారు. విద్యార్థి దశ నుంచే పోలీస్ చట్టాలు, సమాజం, నేరాలు గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏఎస్సై హఫీజ్, సిబ్బంది పాల్గొన్నారు.



ముదురు రంగుతో కనపడకుండా ఉన్న డ్రమ్ములు



వాహనం ఢీ కొనడంతో హోటల్ వద్దకు వచ్చి పడిన డ్రమ్ము

అరె.. అక్కడుందా డ్రమ్ము!

- హైవేపై ప్రమాదకరంగా డ్రమ్ముల ఏర్పాటు
- ముదురు నీలం రంగు వేయడంతో వాహనదారులకు కనిపించని వైనం
- కనపడక ఢీ కొడుతూ ప్రమాదాలకు గురవుతున్న వాహనాలు
- వేగ నియంత్రణ ప్రయత్నం విఫలం

ఉలవపాడు:

ప్రమాదాలు నివారించడానికి ఏర్పాటు చేసిన డ్రమ్ములే ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వేగంగా వస్తున్న వాహనాలు డ్రమ్ములను ఢీ కొట్టి గాయాల పాలవుతున్నారు. డ్రమ్ములు గాఢ నీలి రంగుతో ఉండటంతో తమకు కనిపించడంలేదని వాహనదారులు వాపోతున్నారు. జాతీయరహదారిపై పలు చోట్ల ప్రమాదాల నియంత్రించడానికి.. వేగం తగ్గించడానికి ఈ డ్రమ్ములను ఏర్పాటు చేశారు. మండల పరిధిలో వీరేపల్లి, చాగల్లు, రాజుపాలెం జంక్షన్, మన్నేటికోట రోడ్డు, కరేడు ర్యాంపు వద్ద వీటిని ఏర్పాటు చేశారు. ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై అంకమ్మ హేచరీ యాజమాన్యాల ఆర్థిక సహకారంతో వీటిని ఏర్పాటు చేశారు. ఎక్కడైనా ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసే వాటికి ఎరుపు లేదా, తెల్లటి రంగు పూసి వాటిపై ఎర్రటి రేడియం స్టిక్కర్లను అంటిస్తారు. అప్పుడు వాహనాల డ్రైవర్లు దూరం నుంచే వాటిని గుర్తించి వేగం తగ్గిస్తారు. కానీ ఉలవపాడు పరిధిలో ఏర్పాటు డ్రమ్ములు గాఢ నీలి రంగులో ఉండడంతో అవి దగ్గకు వచ్చేదాకా కనిపించక ఢీ కొడుతున్నారు.



వాహనాలు ఢీ కొనడంతో రోడ్డు దాటి అవతల పడిన డ్రమ్ము



మన్నేటికోట అడ్డరోడ్డు వద్ద పడిపోయిన డ్రమ్ము

క్షతగాత్రులుగా..

ప్రమాదాల నివారణ సంగతి దేవుడెరుగు. కానీ ఈ డ్రమ్ముల వల్ల కొత్తప్రమాదాలలు తలెత్తుతుండటంపై అంతా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఓ డ్రమ్మును ద్విచక్రవాహనం నడుపుతున్న శైలేంద్రకుమార్‌కు ఢీ కొనడంతో గాయాలయ్యాయి. అలాగే ప్రతిరోజూ లారీలు ఈ దిమ్మెలను కనపడక ఢీ కొనడంతో ఈ డ్రమ్ములు జాతీయరహదారి పక్కనపడిపోతున్నాయి. వాటినిండా ఇసుక పోసి బరువుగా ఉంచినా కూడా ఢీకొన్న సమయంలో చాలా దూరంగా ఎగిరి పడుతున్నాయి. అలాంటి సమయంలో ఆ పరిసరాల్లో ఇతర వాహనాలు లేదా మనుషులున్నా ఘోరం జరగకమానదు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన డ్రమ్ముల్లో ఇప్పటికే సగం పడిపోయాయి. అక్కడక్కడా ఉన్న ఇవి కనపడక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రంగు మార్చి రేడియం స్టిక్కర్లు అంటించాలని వాహనదారులు కోరుతున్నారు.

జాబ్‌కార్డులు ఉన్నవారందరికీ పనులు కల్పించాలి

- డ్వామా పీడీ జోసఫ్‌కుమార్
- అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- రూ.7.31 లక్షల రికవరీకి ఆదేశం



నిధుల వినియోగంపై చర్చిస్తున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

పామూరు: జాబ్‌కార్డులు ఉన్న ప్రతిఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ జోసఫ్ కోరారు. ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 16వ ప్రజా వేదిక కార్యక్రమాన్ని స్థానిక ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఎంపీడీఓ బొలినేని సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజావేదికలో మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో ఏప్రిల్ 1 2023 నుంచి మార్చి 31 2024 వరకు జరిగిన మొత్తం 603 పనులకు సంబంధించి ఖర్చుచేసిన రూ.12.12 కోట్ల వివరాలను వివరించారు. వీటిలో మొత్తం 545 పనులకు సంబంధించి కూలీలకు రూ.9,97,85,362, మెటీరియల్ కింద రూ.14,90,417 కాగా, మొత్తం రూ.10,12,75,779 ఖర్చుచేసినట్లు తెలిపారు. ఆదేవిధంగా పీఆర్ కింద గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, పాలకేంద్రాలు, హెల్త్‌సెంటర్లు మొత్తం 56 పనులకు సంబంధించి మొత్తం రూ.1,96,31,522 ఖర్చుచేసినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ కింద చేసిన 2 పనులకు సంబంధించి మెటీరియల్ కింద మొత్తం రూ.2,69,617 ఖర్చుచేయడం జరిగిందన్నారు. కొన్ని పంచాయతీల్లో చేసిన చెరువు పనుల కొలతల్లో సరాసరి 10 శాతం వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా మస్టర్లలో తేడాలు, డబుల్ జాబ్‌కార్డులు, సంతకాలు లేకుండా మస్టర్లు, రికార్డుల నమోదుల్లో తప్పులను సామాజిక తనిఖీలో గుర్తించినట్లు తెలిపారు. వీటికి సంబంధించి మొత్తం రూ.3,32,577 రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని తూర్పుకట్టకిందపల్లెలో నిర్మించిన ఆర్‌బీకే, బల్క్‌మిల్క్‌సెంటర్ పనులు పూర్తికాకుండానే రూ.3,98,400 అదనంగా బిల్లులు చెల్లించినట్లు తేలిందని, వాటిని కూడా రికవరీకి ఆదేశించామని అన్నారు. మండలంలోని వగ్గంపల్లె గ్రామానికి చెందిన 16 మంది రైతులు, నిమ్మచెట్లపల్లె గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు మొత్తం 19 మంది రైతులకు సంబంధించి 18 బత్తాయితోటలు, ఒక మామిడితోటకు సంబంధించి పెండింగ్ బిల్లులను ఏడాదిగా ఎందుకు చెల్లించలేదని, వారంలోగా రైతులకు బ్యాంకు ఖాతాలు ఏర్పాటుచేసి వెంటనే వారి ఖాతాల్లో నగదు జమయ్యేలా చూడాలని, లేకపోతే చర్యలు తప్పవని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. టీఏలు, ఎఫ్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బొలినేని సురేష్, డీవీవో ఝాన్సీరాణి, అంబుడ్స్‌మెన్ శ్రీకాంత్‌రెడ్డి, ఏపీవో బి.మాల్యాద్రి, ఎస్ఆర్‌పీ వెంకటేశ్వరరావు, డీఆర్‌పీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో వైస్ ఎంపీపీ దగ్గుమాటి సుమన్‌రెడ్డి, ఎంపీడీవో దేవసేన కుమారి

టంగుటూరు: నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సాధారణ సర్వసభ్య సమావేశం 11:30 ప్రారంభం అయ్యి, 01: 30 కే తూతూ మాత్రంగా ముగించారు. కొంత మంది అధికారులు డుమ్మా కొట్టడంతో ప్రజా ప్రతినిధులు మాత్రం ఎందుకు రావడం అని అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ దగ్గుమాటి సుమన్‌రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం శనివారం నిర్వహించామని ఎంపీడీవో దేవసేన కుమారి తెలిపారు. టంగుటూరు ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు మాట్లాడుతూ టంగుటూరు సెంటర్లో అభివృద్ధి ముసుగులో చిరువ్యాపారుల పొట్ట గొట్టేందుకు అక్రమణలు తొలగించటం, డివైడర్ చిరు వ్యాపారస్తులను తొలగించటం సరికాదన్నారు. సెంటర్లో ఉన్న మండల టీడీపీ నాయకుడికి చెందిన కాంప్లెక్సు కనిపించడం లేదా, తహసీల్దార్ కార్యాలయం నుంచి సెంటర్ వరకు అధ్వానంగా, గుంతల మయమై ఉన్న రోడ్డు నిర్మించవచ్చు కదా అని ప్రశ్నించారు. అలాగే టంగుటూరు గ్రామంలో డ్రైనేజీలు లేక కాలువల్లో మురుగు నీరు ఇళ్ల ముందుకు వచ్చి ప్రజలు రోగాలు పాలవుతున్నారని, వెంటనే తొలగించాలని కోరారు. అనంతవరం సర్పంచ్ శివరామరాజు మాట్లాడుతూ రైల్వే అధికారుల నిర్లక్ష్యంతో అనంతవరం, వెలగపూడి గ్రామాలకు వచ్చే మంచి నీటి పైపు లైను మరమ్మతులకు గురి కావడంతో 10 రోజుల నుంచి గ్రామంలో మంచి నీటి సమస్య తలెత్తిందని తెలిపారు. కాగా రెవెన్యూ, ఆర్టీసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ అధికారులు సమావేశానికి హాజరు కాలేదు.

90 శాతం రాయితీపై డ్రిప్ అందజేత



టంగుటూరు: దశపర్ణి కషాయం తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాధికారి వెంకట్రావు

మర్రిపూడి: రైతులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్‌లు అందిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలశ్రీ వీరాంజనేయులు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో శనివారం అగ్రికల్చర్ మైక్రో ఇరిగేషన్‌పై నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతుల కోసం హార్టికల్చర్‌ను ప్రోత్సహించేందుకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా సబ్సిడీపై పరికరాలు ఇస్తామన్నారు.

భూగర్భ జలాలు తక్కువగా ఉన్న ప్రదేశంలో మైక్రో ఇరిగేషన్ తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ, షేక్ ఇమ్రాన్, ధర్మ, ఎంపీడీఓ జగదీష్, సుజాత, ఎం. శివరాజు, చేరెడ్డి నర్సారెడ్డి, గొంటు హనుమారెడ్డి, తుళ్లూరి నరసింహారావు, రేగుల వీర నారాయణ, వ్యసాయాధికారి సీహెచ్ వెంకటేష్ ఉన్నారు.

రేపటి నుంచి శనగ విత్తనాల పంపిణీ

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సోమవారం నుంచి శనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి పూర్ణచంద్రరావు తెలిపారు. మండలానికి యర్ర శనగ విత్తనాలు 4437 క్వింటాలు, తెల్ల శనగలు 808 క్వింటాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తెచ్చుకోవాలన్నారు.

దశపర్ణితో లద్దె పురుగు నివారణ

టంగుటూరు: దశపర్ణి కషాయంతో లద్దె పురుగును నివారించవచ్చునని ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట్రావు తెలిపారు. పొందూరులో ఐసీఆర్పీ.. యువ రైతు రమాదేవి 200 లీటర్ల దశపర్ణి కషాయం తయారు చేశారు. ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఇలా తయారు చేసుకున్న కషాయాన్ని 41 రోజుల తర్వాత వడగట్టుకుని అన్ని రకాల పంటల్లో రెండు సార్లు పిచికారీ చేయడం వల్ల లద్దె పురుగుతో పాటు తెగుళ్లను కూడా నివారిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి తుమ్మలపూడి ఐసీఆర్పీలు సుజాత, మరియమ్మ, త్రివేణి, కవిత, జ్యోత్స్న, శృతి, ఎస్ఎస్జీ మహిళలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల ఉమ్మడి సర్వే

సీఎస్ పురం (పామూరు): మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామ పరిధిలో గల ఫారెస్ట్, రెవెన్యూ భూములను శనివారం ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా సర్వే చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమామహేశ్వరరెడ్డి, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఫారెస్ట్, రెవెన్యూ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేశారు. సర్వేలో ఎఫ్ఎస్ఓ అలీమ్, ఎఫ్‌బీఓ డి.బ్రహ్మయ్య, విలేజ్ సర్వేయర్ శ్రీరాములు పాల్గొన్నారు.

గ్రామ సభలు సద్వినియోగం చేసుకోండి

పొన్నలూరు: గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి. పుల్లారావు అన్నారు. బోగనంపాడులో శనివారం గ్రామసభ నిర్వహించారు. పలు భూ సమస్యలపై 170 అర్జీలు స్వీకరించారు. భూమి విస్తీర్ణంలో తేడాలను సరి చేయడం, పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రీసర్వే డీటీ కె. వెంకటేశ్వరరావు, ఆర్ఐ నరసయ్య, సర్వేయర్ రమేష్‌చంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

కొండపి: ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి అండర్ 14 అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. ప్రణీత్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వి.సూసన్నకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక గర్వకారణమన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎ.రవి కిరణ్ కుమార్ మాట్లాడుతూ అండర్- 14 బాలుర విభాగంలో శుక్రవారం టీఆర్ఎస్ కందుకూరులో జరిగిన జిల్లా సెలక్షన్స్‌లో ఎంపికైన యస్. ప్రణీత్ ఏలూరు జిల్లా కైకారంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారన్నారు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సూసన్నకుమార్ వ్యాయామ ఉపాధ్యాయుడు రవి కిరణ్ కుమార్ అభినందించారు.

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సదస్సు



నినాదాలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని వెంగపల్లి హరిజనవాడలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై శనివారం రాత్రి సదస్సు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ ఎస్సీ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు కొటికల బాలబాదుర్ల, చదలవాగ బాలగురవయ్య, కె.శాంతరాజు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణతో మాలలకు జరిగే అన్యాయం, రిజర్వేషన్ల వర్గీకరణ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సీ పోరాట సమితి నాయకులు, అంబేడ్కర్ ధర్మ పోరాట రాష్ట్రనాయకులు శాంతరాజు, దమ్ము శ్రీను, తిరుపతయ్య, ఉప్పేల బెంజి, యు.రాజారావు, మాజీ సర్పంచ్ కూడలి చిన్నయ్య, కూడలి వెలుగొండయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న దద్దాల



వరుడికి కానుక ఇస్తున్న దద్దాల



జంగాలపల్లెలో...

కనిగిరి రూరల్: నియోజకవర్గంలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుడు, ప్రముఖ కాంట్రాక్టర్ తూము వెంకట కృష్ణారెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, చిన్న అలవలపాడులో ఉప్పు వారి వివాహ వేడుకల్లో పాల్గొని వధువు మౌనికను ఆశీర్వదించారు. మండాదివారిపల్లిలో కోనంకి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని శంకవరంలోని డబ్బుకొట్టు వారి వివాహ వేడుకల్లో పాల్గొని వధువు శ్రావణిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వెలిగండ్ల మండలం బూడిదపాలెంలో పాతకొట్టు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. సీఎస్ పురం మండలం ఏకునాంపురం గ్రామంలోని అన్నెబోయిన వారి వివాహ వేడుకల్లో పాల్గొని వరుడిని ఆశీర్వదించారు. హనుమంతునిపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ ఎలికవారిపల్లి గ్రామంలో తాళ్ల వారి వివాహ వేడుకల్లో వధువు తాళ్ల బ్రహరాంభను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎలికవారిపల్లిలో ఎలికా వారి వివాహ వేడుకల్లో పాల్గొని వరుడు ఎలికా శ్రీనివాసులును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. దద్దాల వెంట జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, నాయకులు భవనం కృష్ణారెడ్డి, ఏటీఆర్, సుబ్బారెడ్డి, కసిరెడ్డి శ్రీను, జీ సుధీర్, చిలంకూరి నాగార్జున రెడ్డి, భువనగిరి వెంకటయ్య, పెద్దన్న, తిరుపతయ్య, కే వెంకటాద్రి, బాలగురవయ్య, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, గురు ప్రసాద్, కటికల వెంకటరత్నం, గొబ్బిళ్ల శ్రీను, కాస్తాల బాలాజీ, చందా నరసారెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, పెన్నా రమేష్, కొడిపిల్ల రత్తయ్య, కొనంకి హరినారాయణ, డబ్బుకొట్టు రవి, శ్రీను, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

జంగాలపల్లెలో...

పామూరు: మండలంలో జరిగిన పలు వివాహ వేడుకలకు వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ శనివారం హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని జంగాలపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యూత్ విభాగం నాయకుడు, వరుడు మానం మహేంద్ర వివాహానికి హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ చాంద్‌బాషా, బీసీసెల్ నాయకుడు చెనికల శ్రీనివాసులు, ఎస్సీసెల్ నాయకుడు కటికాల వెంకటరత్నం, రేగులగడ్డ నాగరాజు, చెనికల వెంగళరావు, రాకేష్, రవి, వెంకటరత్నం, నాగార్జున, యడవల్లి నాగరాజు, ఆలూరి నారయ్య, మల్లికార్జున, మానం లక్ష్మణ, వెంగళరావు, మహేశ్వరరావు, మల్లికార్జున, అల్లూరి బ్రహ్మయ్య, గొబ్బిళ్ల శ్రీను, మర్రి రాజుయాదవ్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపానికి భూమి పూజ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సింగరాయకొండ: పాతసింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం సుమారు 2కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న టీటీడీ కల్యాణ మండపానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. రూ. 5 లక్షల విరాళం ఇచ్చిన దాత, జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, ఆలయ ట్రస్టుబోర్డు కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, ఈఓ పి. కృష్ణవేణి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, మట్టా సుబ్బారావు, ఉదయగిరి వెంకట లక్ష్మీ నరసింహాచార్యులు, ఉదయగిరి శేష లక్ష్మీనరశింహాచార్యులు, కుంచాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద పరిశుభ్ర కార్యక్రమాలు



ఆలయం వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేయిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: కార్తీక మాసంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయాల వద్ద పరిశుభ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం స్థానిక దొరువు వద్ద గల అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేయించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో చిల్లచెట్లు, పిచ్చిచెట్లను తొలగించారు. వ్యర్థాలు లేకుండా పూర్తిగా పరిశుభ్రం చేయించి కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించారు. ట్యాంకు లీకేజీ నీరు రోడ్లపై పారకుండా కాలువల్లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపులేటి అరుణోధర్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది ప్రసాద్‌రెడ్డి, రత్తయ్య, ఖాదర్‌వలి పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

కనిగిరి రూరల్: చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరి మండలం తుమ్మగుంటకు చెందిన జీ వెంకట నారాయణ (21) ఈ నెల 22న ఆర్థిక సమస్యలు, ఒత్తిళ్ల కారణంగా పురుగుల మందు తాగాడు. పరిస్థితి విషమించడంతో స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించి ఒంగోలు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

40 రోజుల అన్నదానం

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం పంచాయతీలోని బంగారమ్మ అంకమ్మతల్లి దేవాలయంలో శనివారం నుంచి 40 రోజుల పాటు అయ్యప్ప స్వాములకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నాటారు వెంకటేశ్వర్లు, తోట నాయుడు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త పులగం నారాయణరావు ప్రారంభించి వడ్డించారు. పాకనాటి సుబ్బారెడ్డి, ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి, నాటారు సుబ్బారెడ్డి, బోండా శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.